**కథ** — డా. కొఠారి వాణీచలపతిరావు

**జూనాబెత్తెడు వంటింట్లో మరమిషన్ల మధ్య నేనూ ఓ మరబొమ్మలా అటూ ఇటూ కదులుతూ పనిచేసుకుంటున్నాను. బోనులో పడ్డ ఎలకలా ఉంది నా మనఃస్థితి. పంజరంలో పెట్టిన చిలుకలా ఉంది నా శరీరస్థితి. మేము కొత్తగా షిఫ్ట్ అయిన టూబెడ్ రూమ్ ఫ్లాట్ అది. ఐదు వందల గజాల ప్లాటులో ఇరవై సంవత్సరాల క్రితం మా మామగారు కట్టించిన విశాలమైన పది గదుల ఇంటిని డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మూడు ఫ్లాట్స్ తీసుకున్నారు మా వారు. ఒకటి అమ్మేసి, ఒకటి అద్దెకిచ్చి ఇదిగో ఈ ఫ్లాట్ మా కోసం ఉంచారు.**

# ఇరుకు బతుకులు

ముఖద్వారం తలుపేసుకుని లోపల కూర్చుంటే ఇక ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయినట్టే అనిపిస్తుంది. బతుకింత ఇరుకైపోతుందని నేనెప్పుడూ అనుకోలేదు.

మిక్సీలో పెరుగేసి మజ్జిగ చేస్తున్నాను. 'బర్...బర్...'మన్న ఆ శబ్దాలు చెవిన బడగానే వెంటనే నాకు నా చిన్నతనంలో మా అమ్మ వంటింట్లో నుంచి చేసే చల్లకవ్వం శబ్దాలు గుర్తుకు వస్తాయి రోజూ. చక్కటి సంగీతం వింటున్నట్టు అనిపించి కళ్లు మూసుకుని ఇంకాసేపు అలాగే పడుకునేదాన్ని. దాలిగుంటలో గంటలతరబడి కాగిన కమ్మటి మీగడపాలతో తయారుచేసిన ఆ పెరుగును అమ్మ చిలికి అక్కడ పెట్టడం ఆలస్యం పిల్లిలా అడుగులో అడుగేసుకుంటూ వెళ్లి వెన్నను దొంగిలించి తినేదాన్ని. ఆ రోజులు ఎంత బాగుండేవని..

గుమ్మం ముందున్న షాజాద్ ఫ్లోర్‌నే చీపురుతో ఊడ్చి చాక్‌పీసుతో నాలుగు ముగ్గు కర్రలు గీస్తుంటే చుట్టుపక్కల ఫ్లాట్ల వాళ్లు నా వంక విచిత్రంగా చూస్తున్నారు. ఆ రోజు ''కాలం మారినా నీ చాదస్తాలు మాత్రం తగ్గటం లేదు'' అని మా వారు ఎద్దేవా కూడా చేశారు. ఈమధ్య ఆయన ఏమన్నా ఏం అడిగినా మౌనంగానే ఉండటానికి అలవాటు పడిపోయాను. నా ఇష్టాయిష్టాలు అడక్కుండా ఆయన అంత మంచి ఇంటిని పడగొట్టించి అపార్ట్‌మెంట్స్‌కు ఎప్పుడయితే ఇచ్చారో అప్పటి నుంచీ ఇలా మౌనవ్రతం పట్టాను.

ఆయన ఒక యంత్రం. యంత్రాలకు స్విచ్‌లు, వైర్లు తప్ప స్పందనలు, అనుభూతులు ఉండవు. మెకానికల్‌గా పని చేయటం తప్ప మమతానురాగాలకు వాటిలో చోటు ఉండదు.

ఆరోజుల్లో మనుషులు యంత్రాల్లా కాదు. మనసులో మంచితనాన్ని, గుండెలో ఆర్ద్రతను, చేతుల్లో కష్టించి పనిచేసే తత్వాన్ని పుణికిపుచ్చుకుని మనిషంటే ఇలా ఉండాలి అన్నట్టు ఉండేవారు. పొరుగింట్లో ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించడం, ఊళ్లో ఏ ఇంట్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా 'నీకు నేనున్నానంటూ' అందరూ ఏకమవ్వటం అక్కడ ఓ ఆనవాయితీగా ఓ సంస్కృతిగా ఉండేది. ఇప్పుడేదీ ఆ సంస్కృతి? ముందు గదిలో ఫోన్ మోగటంతో నా ఆలోచనలకు అంతరాయం కలిగింది. వెళ్లి రిసీవర్ ఎత్తాను.

''అమ్మా'' స్మిత గొంతు. కొన్ని వేల మైళ్ల దూరం నుంచి నా మనసులో వాత్సల్యపు వెల్లువ ఒక్కసారిగా ఓ కెరటంలా ఇంతెత్తున లేచింది ఆ గొంతు వినబడగానే.

''అమ్మా...స్మితా..ఎలా ఉన్నావమ్మా?''

''ఏం బాగోలేనమ్మా'' విచారంగా ఉంది స్మిత కంఠం.

''ఎందుకమ్మా.. ఏమయింది?'' అన్నాను ఉద్వేగంగా.

''ఇక్కడ నాకేం నచ్చలేదమ్మా. చాలా లోన్లీగా ఫీల్ అవుతున్నాను. నువ్వు, నాన్న మన ఊరు, మన దేశం అన్నీ గుర్తుకొస్తున్నాయి. చాలా ఏడుపొస్తోందమ్మా. ఈ క్షణమే మీ దగ్గరకి వచ్చి వాలిపోవాలని నిన్ను చూడాలని నీతో మాట్లాడాలని అనిపిస్తోంది.'' నా గుండెల్లో చెప్పలేని అలజడి. అయినా అది వ్యక్తం గాకుండా జాగ్రత్త పడుతూ దానికి ధైర్యం చెప్పాను.

''ఉత్తరాల్లో, ఫోన్‌లో నాతో కబుర్లు చెబుతూనే ఉన్నావు కదమ్మా. పెళ్లయిన పిల్లవి. అత్తగారింట్లో కాక అమ్మ దగ్గరే ఇంకా ఉండాలనుకుంటే ఎలా? నీకు తోడుగా అజిత్ ఉన్నాడు కదా. అతనితోడిదే లోకంగా అన్నీ మర్చిపోయి జీవితం గడపాల్సిన ఈ సమయంలో ఇలా మాట్లాడుతున్నావేం?''

''ఆయనకు క్షణం తీరిక ఉండదమ్మా. పగలూ, రాత్రుళ్లూ పనే. ఇక్కడ పని చేస్తేనే డబ్బులు. డబ్బే ప్రపంచం వీళ్లకు. ఎవరి గురించి ఎవరూ పట్టించుకోరు. ఎవరికి వారే యమునాతీరే. ఈ వాతావరణంలో నేను ఇమడలేక పోతున్నాను. అందుకే నాన్నకు ముందే చెప్పాను. నాకు ఫారిన్ మాచెస్ చూడొద్దని. వినలేదు''

చెమర్చిన కళ్లతో తిరిగి కిచెన్‌లోకి వెళ్లిపోయాను.

★ ★ ★


''ఈరోజు న్యూఇయర్స్ ఈవ్‌పార్టీ ఉంది. వెళ్లాలి. నేను ఆఫీసు నుంచి వచ్చేసరికి రెడీగా ఉండు'' అన్నారు ఆయన నన్ను ఉద్దేశించి. నాకెందుకో అలాంటి పార్టీలు నచ్చవు. అలాంటి వాతావరణంలో నేను ఇమడలేను. అందుకే ''మీరు వెళ్లి రండి'' అన్నాను సమాధానంగా. అలా అనగానే ఆయన చటుక్కున తలెత్తి...''ఇంక నువ్వు ఎదగవా? ఇన్ని సంవత్సరాలుగా సిటీలో ఉంటున్నా ఇంక నువ్వు ఇంతేనా? ఈ నూతిలో కప్పలాంటి జీవితం నుండి ఇంక ఎప్పటికి బయటపడవా? ఎక్కడికంటే అక్కడికి నాతో నిన్నూ తీసుకెళ్లి ఈ ప్రపంచాన్ని చూపించి నిన్ను సోషల్‌గా మోడర్న్‌గా మార్చాలన్న నా ప్రయత్నాన్ని నువ్వెందుకు అర్థం చేసుకోవు అసలు? లైఫ్‌ని ఎంజాయ్ చేయకుండా ఇలా కుంచించుకునిపోతూ బతకడంలో నీకు ఏం ఆనందం దొరుకుతుందో నాకు అర్థం కాదు'' అన్నారు కోపంగా.

ఆ మాటలు, ఆ కోపం నామీద ఎంతమాత్రం ప్రభావం చూపించలేదు. ఎందుకంటే నాకంటూ కొన్ని ఇష్టాలున్నాయి. నిర్దిష్ట అభిప్రాయాలున్నాయి. ఆయనకు ఇష్టం అయిందీ. ఆయనకు మంచిగా అనిపించిందీ నాకూ అలాగే అనిపించాలని లేదుకదా. సోషల్, మోడర్న్ అన్న పదాలకు ఆయన ఇచ్చే వ్యాఖ్యానం ఒక రకమైతే నాది మరో రకం. మనసులోనే నవ్వుకున్నాను ఆయన మాటలకు.

''అసలు విషయం ఏమిటంటే నీకు చాలా ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్. అందంగా, ఫ్యాషనబుల్‌గా ఉండననీ, ఇంగ్లీషులో ఫ్లూయన్సీ లేదనీ. అందుకే ఈ నాగింగ్'' అన్నారు ఆయన కొసమెరుపుగా.

ఈసారి నాకు పడీపడీ నవ్వాలనిపించింది. అగ్నిలో ఆజ్యం పోసినట్లు అవుతుందని కంట్రోల్ చేసుకున్నాను.

''ఇంతకూ ఏమంటావ్..వస్తావా...రావా? ఆఖరిసారి అడుగుతున్నాను చెప్పు?''



''వస్తాను!'' అన్నాను ముక్తసరిగా.

''సరే! సరిగ్గా ఏడు గంటలకు బయలుదేరాలి మనం. ఆరుగంటల కల్లా వచ్చేస్తాను. అప్పలమ్మలా కాకుండా కాస్త అందంగా తయారవ్వు. గంజి పెట్టిన జరీచీరలు కాకుండా ఏ జార్జెట్ చీరో కట్టుకో. కాస్త ఆ తెల్ల జుట్టుకు 'డై' చేసుకో. నీకు చేసుకోవటం రాకపోతే ఏ బ్యూటీపార్లర్‌కయినా వెళ్లు. అక్కడంతా క్లాసు మనుషులు వస్తారు'' అంటూ పిల్లాడికి పాఠం నేర్పినట్లు గడగడా నాకన్నీ ఏకరువు పెట్టేశారు మావారు.

నేను 'ఊ' అనలేదు. 'ఆ' అనలేదు. విని ఊరుకున్నాను. 'నా బట్ట, నా కట్టు కూడా ఈయన చెప్పినట్టే ఉండాలి కాబోలు' అని మాత్రం మనసులో అనుకున్నాను. ఆ సాయంత్రం ఇటు నా ఇష్టాన్ని అటు ఆయన ఆజ్ఞను దృష్టిలో ఉంచుకొని మధ్యస్థంగా మైసూరు సిల్కు చీర కట్టుకుని ఇంట్లోనే జుట్టుకు హెన్నా పెట్టుకుని పొడవాటి జుట్టుకు క్లిప్ పెట్టుకుని ఆవిధంగా తయారయ్యాను. మావారు వచ్చీరాగానే ఒక్కసారి నన్ను ఎగాదిగా చూసి మనసులో ఏమనుకున్నారో గానీ నాతో మాత్రం ఏమీ అనలేదు.

ఈమధ్య మారుతీ జెన్ కొన్నారు మా వారు. రోజూ ఆఫీసుకి తను మోటార్‌సైకిల్ మీదే వెళ్లి పార్టీలు, పెళ్లిళ్లకు మాత్రం కారు బయటకి తీస్తూ ఉంటారు. అదొక స్టేటస్ సింబల్ కదా! ఏదో ఒక పెద్ద క్లబ్‌లో మెంబర్‌షిప్ ఉండటం కూడా ఓ హోదాను తెచ్చిపెడుతుందిట. దాని తాలూకుదే ఈ రోజు పార్టీ. ఒంటరిగా కొంతమంది, జంటలుగా కొంతమంది వచ్చారు. స్లీవ్‌లెస్ ఫ్రాక్ టైప్ మోడ్రన్ డ్రెస్‌లో ఓ యువతి ఓ యువకునితో క్లోజ్‌గా నిల్చుని మాట్లాడుతూ కారిడార్ గుండా వెళ్తున్న మమ్మల్ని చూసి మా వారిని ఉద్దేశించి ''హాయ్! కృష్ణవెరా హన్! హా ఆం యూ'' అని పలకరించింది. మా వారు ఆ గొంతు వచ్చిన వైపు చూసి చెయ్యి ఊపుతూ ''హాయ్... ఫైన్... థాంక్యూ'' అంటూ ముందుకు నడిచారు.

''చీరలో ఉన్న నిన్ను ఈరోజు అందరూ ఓ వింతమృగాన్ని చూసినట్టు చూస్తారు'' అన్నారు మా వారు నన్ను ఉద్దేశించి. నేను ఆయన మాటల్ని పట్టించుకునే స్థితిలో లేను అప్పుడు. నా ధ్యాస అంతా ఇందాక ఆ అమ్మాయి పెదవుల మధ్య వెలుగుతున్న సిగరెట్ మీద ఉంది. నాకు చాలా జాలి అనిపించింది. ఆ జాలి ఆరోగ్యం పాడుచేసుకుంటున్న ఆ అమ్మాయి మీద కాదు. భవిష్యత్తులో ఆమె కడుపున పుట్టబోయే ఆమె పిల్లల మీద.

మిస్టర్ అండ్ మిసెస్ వర్మ దంపతులు మమ్మల్ని చూస్తూనే మా దగ్గరికి వచ్చారు.

''హలో కృష్ణా!'' అంటూ ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి 'హలో' అంటూ నన్నూ పలకరించాడు వర్మ.

''నమస్కారమండీ'' అన్నాను రెండు చేతులూ

జోడిస్తూ.

మా వారు నా వంక అదోలా చూశారు. మిసెస్ వర్మ కూడా అలాగే చూసింది నన్ను.

''హౌ ఆర్ యూ?'' అన్న ఆమె ప్రశ్నకు నేను ఏమాత్రం బిడియం, సంకోచం లేకుండా తెలుగులో గలగలా మాట్లాడుతూ సమాధానం ఇచ్చాను. ఆ తరువాత కూడా ఆమె ప్రశ్నలకు అలాగే సమాధానం చెప్పాను. అచ్చమైన తెలుగులో మా వారు ఇబ్బందిగా ముఖం పెట్టరుగానీ నాకు మాత్రం చాలా ఆనందంగా ఉంది. హాయిగా ఉంది. నా మాతృభాషలో మాట్లాడటానికి నేనెందుకు సిగ్గుపడాలి? ఆ తరువాత వాళ్ల కొలీగ్ ఒకాయనను ఉద్దేశించి 'మిస్టర్ ఆనందరావ్' అని మా వారు పరిచయం చేశారు. పక్కనున్న వాళ్లావిడ పేరు సులోచన అట. ఆవిడ అక్కడికి వచ్చిన దగ్గరినుంచీ నన్ను ఎగాదిగా చూస్తూనే ఉంది. నా మెళ్లో నగలేవీ లేకపోవటం...ఖరీదైన చీర కట్టకపోవడం ఆవిడకు కొంత తృప్తినిచ్చినట్లుగా చూపులను బట్టి నాకర్థమయింది. తన మెడలోని కాస్ట్లీ డైమెండ్ పెండెంట్‌ను..నవరత్నాలు పొదిగిన దిద్దులను మాటిమాటికీ మునివేళ్లతో స్పర్శిస్తూ నా దృష్టిలో పడే ప్రయత్నం చేసింది.

''మీరు మా ఇంటికి రావాలి ఓ రోజు.. అమీర్‌పేటలోని మా పాత ఇంటిని అపార్ట్‌మెంట్స్‌కు ఇచ్చాక మీరు చూడలేదు కదూ'' అంటున్నారు మా వారు గర్వంగా.

''అవునా. వెరీగుడ్ కంగ్రాట్స్. నేను త్రీ బెడ్‌రూమ్ డీలక్స్ ఫ్లాట్ ఒకటి మెహిదీపట్నంలో తీసుకుంటున్నాను. నెక్స్ట్ మంతే గృహప్రవేశం. మీరు తప్పక రావాలి'' అని ఆనందరావు అన్నాడు.

''మీకో అమ్మాయి కదూ. ఏం చేస్తోంది'' అని ఆనందరావు అడిగీ అడగటం ఆలస్యం-''నౌ షి ఈజ్ ఇన్ అమెరికా. హర్ హస్బండ్ ఈజ్ ఎ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'' అని అత్యుత్సాహంతో సమాధానం చెబుతున్నారు మా వారు.

''మా అబ్బాయి కూడా అమెరికాలోనే ఉన్నాడు. మా అమ్మాయి కూడా రిసెర్చ్ కోసం అక్కడికే వెళ్లే ప్రయత్నంలో ఉంది'' అంది సులోచన. ఆ సంభాషణ నాకు ఎంతమాత్రం ఆసక్తి కలిగించలేదు.

పార్టీ ప్రారంభమైంది. మగవాళ్లు మందు కొడుతున్నారు. ప్రతి ఒక్కరి చేతిలోనూ ఒక గ్లాసు. ఆడవాళ్లూ కొందరు తాగుతున్నారు. కొందరు కూల్‌డ్రింక్‌తో భర్తలకు కంపెనీ ఇస్తున్నారు. ముక్కుపుటాలు బద్దలైపోతున్నాయి. ముక్కుకు కర్చీఫ్ అడ్డం పెట్టుకుంటే మర్యాదగా ఉండదు గనుక ఆ ప్రయత్నం మానుకున్నాను.

తళుకుతళుకు డ్రెస్సులేసుకొని జుట్టు విరబోసుకుని మైకుల ముందు నిల్చుని హిందీ పాటలు పాడుతున్నారు ఇద్దరు అమ్మాయిలు. పాటకనుగుణంగా ఆర్కెస్ట్రా మోగుతోంది లైట్‌గా.

''హలో పూనమ్! హౌ ఆర్ యూ'' అంటూ స్లీవ్‌లెస్ బ్లౌజు, ఉల్లిపొర లాంటి శారీ, పెదవులకు ఎర్రటి లిప్‌స్టిక్‌లో ఉన్న ఓ అధునాతన యువతికి షేక్‌హ్యాండ్ ఇచ్చారు మా వారు. నేను పక్కనే ఉన్న విషయం మర్చిపోయినట్లుగా ప్రతి మాటకు ముందూ పెద్దగా నవ్వుతూ ఆ పరిసరాలనే ఓ నిమిషం విస్మరించారు ఇద్దరూ. ముగ్గురు వ్యక్తులున్నప్పుడు ఒకరిని గురించి మర్చిపోయి ఇద్దరు మాత్రమే మాట్లాడుకుంటుంటే ఆ మూడో వ్యక్తికి ఎంత ఇబ్బందిగా ఉంటుందో నాకూ అలాగే అనిపించింది ఆ నిమిషంలో.

''ఓ! ఇంట్రడ్యూస్ చేయటమే మర్చిపోయాను. షి ఈజ్ మై వైఫ్ కిరణ్మయి'' అన్నారు ఆ తర్వాత. నేను ఆవిడతో ఏదో మాట్లాడబోతుంటే మా వారు ఏదో పని ఉన్నట్టు పక్కకు పిల్చి ''షి ఈజ్ ఏ డైవర్సీ. మీ వారు అంటూ ముచ్చట్లు తేకు'' అన్నారు మా వారు. నా మాటల్లోని డీసెన్సీ మీద ఆయనకు నమ్మకం లేదు. అమ్మలక్కల ముచ్చట్లు ఎక్కడ మాట్లాడేస్తానో అని ఆయన భయం. ఆవిడకు తెలుగు రాదు. కనుక హిందీలో మాట్లాడుతుంటే నేనూ హిందీలో మాట్లాడాను. మా వారు ఆశ్చర్యంగా నా వంక చూశారు. మాతృభాషను కావాలనే నిర్లక్ష్యం చేస్తూ అప్పుడే లండన్ నుంచో, అమెరికా నుంచో దిగివచ్చినట్లు 'యా! వ్వా' అంటూ ఫోజులు కొట్టేవాళ్లంటేనే నాకు గిట్టదన్న విషయం అర్థం చేసుకోవటానికి మావారికి అన్ని సంవత్సరాలు పట్టింది.

ఆ రోజుల్లో అవకాశాలు లేక నేను పెద్దగా చదువుకోలేదు. అందుకు నేను బాధ పడ్డాను. కానీ నా మాతృభాషలో నేను మాట్లాడటానికి మాత్రం ఎప్పుడూ సిగ్గుపడలేదు.

ఇంట్లో కూర్చునే హిందీ విశారద పాసయ్యాను. ఇరుగుపొరుగుల సహకారంతో మాట్లాడటంలో అభ్యాసం చేశాను. ఇంగ్లీషు పెద్దగా రాకపోయినా అవసరం పడినప్పుడు మేనేజ్ చేయగలను. అర్థరాత్రి తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకునే సందర్భంలో అరుపులు, కేకలతో హాలు దద్దరిల్లిపోయింది. క్రాకర్స్ పేల్చారు. బెలూన్లు బద్దలు కొట్టారు. ఆ గందరగోళంలో ఇమడలేక ఓ మూల నిల్చుని అదంతా చూస్తున్న నేను అనుకున్నాను...



## సెంచరీ

**అరేబియన్ గుర్రమంటి నడుం ఉన్న నగ్మా గురించే ఇప్పుడంతా చర్చించుకుంటున్నారు. కారణం ఏమిటో మీకూ తెలుసు. మొన్నామధ్య కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసిన నగ్మా ఇప్పటికి ఇండస్ట్రీలో సెంచరీ పూర్తి చేసింది. 'డ్రీమ్స్' చిత్రం తన వందో చిత్రం అని ప్రకటించిన నగ్మా ఈ క్రెడిట్ అంతా ఆశిష్ చనానాకే దక్కుతుందంటోంది. 'ఈ సినిమాతో నాకల నెరవేరింది. మంచి ప్రొడక్షన్‌లో నేను కలకాలం గుర్తుంచుకునే అవకాశం కలిగింది' అంటోంది నగ్మా. సౌరవ్ నీవేమైనా కామెంట్ చేస్తావా?**

'కాలం ముందుకు నడుస్తూనే ఉంటుంది. కాల గతిలో నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు దొర్లిపోతూనే ఉంటాయి. సంవత్సరంలో మొదటి రోజు సంబరాలు చేసుకున్నంత మాత్రాన వొరిగేదేమిటి? మళ్లీ మర్నాటి నుంచీ అదే జీవితం..అవే తప్పులు. అదే గానుగెద్దు నడక. అంతగా! పోయిన సంవత్సరాన్ని సింహావలోకనం చేసుకుని తప్పొప్పులు బేరీజు వేసుకుని వచ్చే సంవత్సరానికి చక్కటి ప్రణాళికను రూపొందించుకోగ లుగుతున్నారా ఎవరయినా?' అని నాలోనే నేనే అనుకుంటుండగా ''ఇంక వెళ్దామా?'' అంటూ వచ్చారు మా వారు.

దారిలో అన్నారు. ''పూనమ్ ఇప్పటికి రెండు పెళ్లిళ్లు చేసుకుంది. రెండూ ఫెయిలయ్యాయి. ప్రస్తుతం ఓ నడివయసు బిజినెస్ మాగ్నెట్‌తో తిరుగుతోంది. లేటుగా వచ్చి ఆమెతో డాన్స్ చేశాడే అతనే అతను.'' అన్నారు మా వారు.

''పిల్లలు?'' అడిగాను. ''ఉన్నారు. ఇద్దరు''

'పాపం' అనిపించింది నాకు. తల్లిదండ్రుల మోడ్రన్ లైఫ్‌స్టయిల్స్ ఎదిగీఎదగని చిన్నారుల మనసు మీద ఎంతటి ప్రభావం చూపిస్తుందో కదా. ఏం పాపం చేశారని పాపం ఆ చిన్నారులకు తండ్రి ఆప్యాయత, జీవితంలో భద్రత కరువయ్యాయి? అనుకున్నాను.

''ఏంటి ఆలోచిస్తున్నావు?'' ''ఏం లేదు''

''ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉంటావు. నలుగురితో సోషల్‌గా మూవ్ అవ్వటం మాత్రం నీకు తెలియదు. పరాయి మగవాళ్లు కనబడితే చాలు. మరీ ముడుచుకుపోతావు. నువ్వు ఈ కాలంలో పుట్టాల్సిన దానివి కాదు. ఇంకా ఎప్పుడు నేర్చుకుంటావ్?'' అన్నారు.

ఆ మాటలు నాకు ఆ రోజు కొత్త కాదు. ఆయనకు ఎప్పుడూ ఏదో అసంతృప్తి. అందంగా, నాజుగ్గా, అల్ట్రామోడ్రన్‌గా ఉండే భార్యను వెంటబెట్టుకుని నలుగురిలోకీ వెళ్లాలని ఉంటుంది ఆయనకు. అలా ఉండే భార్య స్టేటస్ సింబల్ మగవాడికి...కారు, ఫ్లాట్, అమెరికాలో సంపాదిస్తున్న పిల్లలు, వీటితోపాటు ఇది కూడా ఒకటి అన్నమాట. భార్య అంటే ఓ మెదడు, ఓ మనసు ఉన్న మనిషి కాదు వీళ్లి దృష్టిలో. అందమైన ఓ ఆటబొమ్మ. ఓ ప్రదర్శన వస్తువు. అలాంటి వాళ్లతో ఏం మాట్లాడినా ఎంతగా వాదించినా ప్రయోజనం ఉండదు.

మారు మాట్లాడకుండా వెళ్లి డ్రెస్ మార్చుకుని వచ్చి పక్కమీద పడుకున్నాను. 'అహం' చల్లారకపోవడం వల్ల కాబోలు కాసేపు చిర్రుబుర్రులాడి ఆ తర్వాత గానీ ఆయన పక్కమీదికి చేరలేదు.

★ ★ ★

నా చిన్నతనంలో మా ఇంట్లో పెద్ద బాదం చెట్టు ఉండేది. పండిన బాదంకాయలను రాయిపెట్టి కొట్టి లోపల పప్పు తీసుకుని తినేవాళ్లం పిల్లలందరం. అమ్మ బాదం ఆకులతో విస్తర్లు కుట్టేది. అదిగాక సపోటా, గంగరేగు, సీతాఫలం చెట్లు ఉండేవి. జామచెట్టుకయితే పండ్లు విరగకాసేవి. ప్రతీరోజూ ఉదయం, రాత్రి భోజనాలు అరటి ఆకుల్లోనే. నేనయితే రోజులో సగభాగం చెట్ల మధ్యనే గడిపేదాన్ని. చెట్ల కొమ్మకు ఉయ్యాల కట్టుకుని ఊగేదాన్ని. చెట్టుకింద మంచమేసుకుని పడుకునేదాన్ని. హోంవర్కు చేసినా, సంగీత సాధన చేసినా, ట్యూషన్ మాస్టరుతో పాఠాలు చెప్పించుకున్నా అన్నీ చెట్ల కిందనే. ఆ చల్లదనం, ఆ శీతలవాయువు, ఎర్రటి ఎండలో వాటి కొమ్మల నీడ ఇవన్నీ నాకు చాలా ఇష్టమైన విషయాలుగా ఉండేవి. పెళ్లయి అత్తవారింటికి వచ్చాక అక్కడ కూడా. అన్నీ కాకపోయినా కొన్ని చెట్లుండేవి. అశోకవృక్షాలు, పెద్దవేపచెట్టు, కరివేపాకు, మందార, మల్లె, సన్నజాజి ఉండేవి. రోజూ సాయంత్రం కాగానే సన్నజాజి, కనకాంబరం, మరువలు కలిపి మాలకట్టేదాన్ని. ఎండాకాలం అయితే సన్నజాజి స్థానాన్ని మల్లెలు ఆక్రమించేవి. దేవుడు పూజకు కొన్ని తీసి పక్కన పెట్టి మిగిలినవన్నీ తలలో పెట్టుకునేదాన్ని. ప్రతీ రాత్రి మా పడకగది పూలసౌరభంతో ఘుమఘుమలాడిపోయేది. ఇప్పుడు ఆ చెట్లూ లేవు. ఆ పచ్చదనమూ లేదు ఆ సువాసనలూ లేవు. అపార్ట్‌మెంట్స్ కోసం పునాదులు తీసే పని ఇంకా పది రోజుల్లో ఉందనగా పెద్దపెద్ద గొడ్డళ్లు, కొడవళ్లతో దృఢంగా ఉన్న పనివాళ్లు నలుగురు వచ్చి నిర్దాక్షిణ్యంగా ఆ చెట్లన్నీ నరికేశారు. 'అయ్యోపాపం' అనిపించింది. 'ఎంత నిర్దయుడు ఈ మనిషి' అనుకున్నాను పదేపదే. ఇప్పుడు మా ఇంట్లో ఒక్క చెట్టు కూడా లేదు. మొక్కలు నాటటానికి ఒక్క అంగుళం నేల కూడా లేదు. మనిషి నడవటానికి సరిపడ వదిలిన జాగాలో ఇంటి చుట్టూ సిమెంట్ చేయించారు. అయినా నా మనసులో చెట్లమీద కోర్కె మాత్రం చావలేదు.

ఆ కోర్కె తీర్చుకోవటానికి తీవ్రంగా ఆలోచించి ఎన్నో దారులు వెతికాను. ప్రతిఫలంగా మా ఇంట్లో బోన్సాయి మొక్కలు వెలిశాయి.

డ్రాయింగ్‌రూమ్‌లో కుండీలో కొలువుదీరి ఉన్న సపోటా చెట్టు పక్కన కూర్చుని దాని వంక తదేకంగా చూస్తూ మహావృక్షం కింద కూర్చున్న అనుభూతికి అలవాటు పడిపోయాను. ఆ చెట్లను చూస్తుంటే మనసు చిరాకుగా ఉన్న రోజున నాకు నా జీవితం, కూడా అలా కురుచ అయిపోయినట్లు అనిపించి అదోలా అయ్యేది. జీవితం పొట్టిదైపోయి, మానవ సంబంధాల మధ్య



## మణిపూస

**షూటింగ్‌లని పక్కన పెడితే తారలు ఓ వెలుగు వెలిగేది ఫంక్షన్లలోనే. ఇదిలా ఉండే తారలెక్కువగా గార్మెంట్స్ షాప్‌లు, జ్యూయలరీ షాప్‌ల ప్రారంభోత్సవాల్లో ఎక్కువగా కన్పిస్తుంటారు. మాజీ మిస్ ఇండియా నమ్రతా శిరోద్కర్ ఈమధ్య ముంబయ్‌లో ప్రారంభమైన గిలివర్స్ ఇంటర్నేషనల్ జ్యూయలరీ షాప్ ప్రారంభోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. జ్యూయలరీ బ్రాండ్‌లో ఎంతో పేరున్న ఈ కంపెనీ ప్రారంభోత్సవానికి ఈమెని ఆహ్వానించడం చర్చనీయాంశమైంది.** ఈ

దూరం పెరిగిపోయి ఏమిటో మనుగడ అని ఆలోచిస్తుంటే ఒక్కసారిగా నాకు వందల, వేల మైళ్ల దూరంలో ఉన్న స్మిత గుర్తుకు వచ్చింది. ఎన్నేళ్లయింది నా చిట్టితల్లిని చూసి? అనుకుంటుంటే నా కళ్లల్లో గిర్రున నీళ్లు తిరిగాయ్.

ఆ సమయంలో అనుకోకుండా ఏదో పనిబడి ఆఫీసు నుంచి ఇంటికి వచ్చారు మా వారు. నన్ను చూసి ''ఎందుకలా ఉన్నావు? ఏం జరిగింది?'' అని అడిగారు. ''ఏమీ లేదు'' అన్నాను.

''ఈమధ్య నువ్వు అదోలా ఉంటున్నావు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉంటావు. ఎందుకు విచారంగా ఉంటావు. ఏమిటి సంగతి?'' అని అడిగారు.

ఏమని చెప్పను? ఏం చెప్పినా అది ఆయనకు అర్థమవుతుందా? అనుభవానికి తప్ప మాటల్లో ఇమడలేని అనుభూతులను మనసు భాషలో వ్యక్తం చేయడం సాధ్యమా? అసలు స్పందించే మనసనేది ఒకటి ఆయనలో ఉంటే చెప్పకుండానే నా ఫీలింగ్స్‌ను అర్థం చేసుకునే వారు కదా? అందుకనే క్లుప్తంగా ''ఏమీలేదు'' అన్నాను.

ఆయన మాట్లాడకుండా అలమారా తెరిచి తనకు కావల్సిన పేపర్లేవో పట్టుకుని వెళ్లిపోయారు.

నా కూతురితో నేను కాసేపు మాట్లాడుకోవాలి అనిపించి లెటర్ రాయడానికి పెన్ను, పేపరు చేతిలోకి తీసుకున్నాను. గొంతు వినాలనిపించినప్పుడు ఫోన్ రిసీవర్ చేతిలోకి తీసుకుంటాను. నా మనసును అందులోని ఆలోచనలను తన కళ్ల ముందు పరచాలని అనిపించినప్పుడు ఉత్తరం రాస్తాను.

అమ్మా స్మితా!


ఎలా ఉన్నావు? నీకూ నాకూ మధ్య ఎంతో దూరం...ఎంతెంతో దూరం కదూ. పెళ్లయిన ఆడపిల్ల అత్తవారింటికి వెళ్లాక పుట్టింటికి దూరమవుతుందని తెలుసుగానీ మరీ ఇంతగా సంవత్సరాల తరబడి కంటికి కనిపించనంత దూరం వెళ్లిపోతుందని ముందు నాకు తెలవదు. అమ్మా! నిన్ను చూడాలని ఉంది అని రాశావు మొన్న ఉత్తరంలో. నాకు ఏడుపు వచ్చింది అది చదువుతుంటే, నా కొంగు పట్టుకుని తిరిగిన పిల్ల నా అడుగులో అడుగేస్తూ ఎటంటే అటు తిరగుతూ నేనే లోకంగా పెరిగిన పిల్ల చూస్తుండగానే పెరిగి పెద్దదై ఎంత దూరమైంది? తలుచుకుంటేనే ఆశ్చర్యంగా ఉంది. అంత దూరం పంపాలని నేను గానీ వెళ్లాలని నువ్వు గానీ అనుకోలేదు. కానీ మీ నాన్న అనుకున్నారు.

ఆయన ఒకసారి ఏదయినా అనుకుంటే అది చేసి తీరతారు. ఎదుటివాళ్ల ఇష్టాయిష్టాలుతో ఆయనకు సంబంధం ఉండదు. ఆయన ఈ కాలం మనిషి. ఇప్పటికి కుహనా సంస్కృతి, మాయజాలతారం లాంటి మెరిసే ప్రపంచం, కృత్రిమపు నవ్వులు, ఫాల్స్ ప్రిస్టేజ్‌లు ఇలాంటి వాటి మధ్య ఆయన గొంతు వరకు కూరుకుని పోయారు. తన వెంట నన్నూ లాక్కెళ్లే ప్రయత్నం నిత్యం చేస్తూ ఉంటారు. కానీ నాకు యథాతథంగా బ్రతకటం ఇష్టం. స్వభావసిద్ధంగా, నేచురల్‌గా ఉండే ప్రతి పని, ప్రతి వస్తువు ఇష్టం. భిన్న అభిరుచులు, భిన్న స్వభావాలు ఉన్న ఇద్దరు మనుషులు కలిసి ఒక ఇంట్లో జీవించటం ఎంత కష్టమో నాకు రోజూ అనుభవానికి వస్తోంది. నా ఆరాటం, నా తపన, నా హృదయ స్పందనలు ఆయనకు అర్థం కావు. మనసు చంపుకుని నన్ను నేను కాదనుకుని ఈ బలవంతపు బ్రతుకు బ్రతకలేకపోతున్నాను. అయినా తప్పదు స్మితా! నువ్వు ఇక్కడ ఉన్నప్పుడు మనం ఇద్దరం మంచి స్నేహితుల్లా ఒకరి భావాలను ఒకరం షేర్‌చేసుకునే వాళ్లం. కానీ ఇప్పుడు నువ్వక్కడ, నేనిక్కడ. ఫోన్లు, ఉత్తరాలే మనకు శరణ్యం. అవి మనుషుల్ని, మనసుల్ని కొంతవరకు మాత్రమే దగ్గరకు తేగలవుకదా!

స్మితా! అక్కడ నువ్వెలా ఉన్నావమ్మా? నువ్వు రాస్తున్న ఉత్తరాలను బట్టి నీ లైఫ్‌ని నేను కొంతవరకూ ఊహించుకోగలిగాను. అజయ్ బిజీ మనిషి. డబ్బే అతని ప్రపంచం. నీ ఎదురుచూపులు, నీ చిరుఅలకలు, నీ ప్రేమపిపాస అతనికి అర్థం కావు. చేస్తున్న జాబ్ చెయ్యిజారిపోతుందని భయం. అంతేకదూ? నా వైపు చూడడానికి, నాతో మాట్లా

## అమీషా హవా

**అప్పటివరకూ స్తబ్ధుగా ఉన్న తారలు ఒక్కసారిగా తారాపథంలోకి దూసుకెళ్ళిపోతున్న రోజులివి. పారితోషికాన్ని బాగా పెంచేసిందని వార్తలొచ్చిన అమీషాపటేల్ ఇటు తెలుగులోనూ, అటు హిందీలోని అవకాశాల్ని బాగానే చేజిక్కుంచుకుంది. అన్నట్టు టాప్‌హీరో అమీర్‌ఖాన్ హీరోగా రాణీముఖర్జీతో కలిసి నటిస్తున్న అమీషాపటేల్ ఇప్పుడు చాలా బిజీగా ఉంది. ఇప్పటివరకూ మామూలుగా నటించగలదన్న అమీషా అందాలు ఆరబోయడంలో కూడా దిట్టగా పేరుతెచ్చుకుంది. కలిడోస్కోప్ ఎంటర్‌టైనమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మిస్తున్న ఈ చిత్రం కెరీర్ పరంగా అమీషాకి ఎంతో కీలకమైనదిగా చెబుతున్నారు.**



డటానికే అతనికి సమయం దొరకదు. ఇంక సరదాలు, ప్రేమానురాగాలకు తావెక్కడ? అని రాశావు. నీ ఆశలను, ఆరాటాన్ని, నీ జీవితంలోని స్తబ్దతను నేను అర్థం చేసుకోగలను. దేశం కాని దేశంలో నా అన్నవాళ్లు ఎవ్వరూ లేని ఆ సుదూర ప్రాంతంలో ఒంటరిగా పంజరంలో పక్షిలా నువ్వెంత విలవిలలాడిపోతున్నావో, ఎంత వేదనను అనుభవిస్తున్నావో నేను అర్థం చేసుకోగలను. నీ భర్త ప్రేమ కోసం నీ గుండె చేస్తున్న చప్పుళ్లను నేను వినగలను. కానీ ఏం చేయుగలం? కాలం వెంట పరుగులు తీస్తున్న ఈ మనిషిని పట్టి ఆపడం ఎలా సాధ్యం? మేధను పెంచుకునే ప్రయత్నంలో, మనసును పట్టించుకోని మనిషికి, జీవితాన్ని ఓ అందమైన అనుభూతిగా కాక పరుగుపందెంగా భావించి పోటీపడే ఈ అత్యాధునికునికి ఎలా చెబితే అర్థం అవుతుంది? ఎలా చెప్పినా అర్థం కాదు. అనుభవాలు గుణపాఠాలు నేర్పితే తప్ప తెలిసిరాదు.

అందుకే ఇలాంటి పరిస్థితులలో మనం చేయగలిగింది ఒక్కటే. మనకంటూ ఒక ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకుని అందులో కాస్త సేద దీరటం, మనసును మరో విషయంవైపు మళ్లించుకుని అందులోనే మనకో తోడును వెతుక్కోవడం, ప్రస్తుతం నేను అదే పనిలో ఉన్నాను. ఓ పామేరియన్ డాగ్‌ను తోడుగా తెచ్చుకోబోతున్నాను. మనిషికి మనిషి తోడు కరవైన ఈ వింత సమాజంలో ఇక పక్షులు, జంతువులేగా మనకు తోడు. దాని పేరు 'జిమ్మీ' అని పెడదామనుకుంటున్నాను. అది వచ్చాక దాని ఫోటో ఒకటి నీకు పంపిస్తాను. ఇక ఉంటాను స్మితా. అతిగా ఆలోచించి మనసు పాడుచేసుకోకు.

ఇట్లు
ప్రేమతో
అమ్మ కిరణ్మయి.

లెటర్ రాయడం ముగించి అలసిన మనసుకు కాస్త విశ్రాంతి ఇవ్వటానికి సోఫాలో వెనక్కు వాలి కళ్లు మూసుకున్నాను.

★ ★ ★

''ఛీ ఛీ! దరిద్రపు కుక్క...ఇల్లంతా ఖరాబు చేస్తోంది. సోఫాలో ఎక్కి పడుకుంది దర్జాగా. దిగు దిగు'' అంటూ చిరాకు పడుతూ విసుగ్గా ముఖం పెట్టి జిమ్మీని ఊరకుక్కలా తరుముతున్న మావార్ని చూసి నాకు చాలా కోపం వచ్చింది.

''దాని పేరు కుక్క కాదు జిమ్మీ. దాన్ని నేను పెంచుకుంటున్నాను. అది కూడా ఈ ఇంట్లో ఓ మెంబర్‌లాంటిది. కొత్తగా వచ్చింది గనుక దానికి ఇంకా బయటికెళ్లి కాలకృత్యాలు తీర్చుకోవటం అలవాటు కాలేదు. ఇంకో రెండు, మూడు రోజులయితే అదే బయటికి వెళ్లి వస్తుంది.'' అన్నాను.

ఆయన నన్నో అడవిజంతువును చూసినట్లు చూశారు ఆ మాటలతో. ఇంతలో బయట గేటు తీస్తున్న చప్పుడయింది.

జిమ్మీ ఒక్క ఉదుటున బయటకు పరుగెత్తి మోరసారించి అదే పనిగా అరవటం మొదలు పెట్టింది. ''రెండురోజులు మన ఇంటి పాలు తాగిందో లేదో అప్పుడే దానికెంత విశ్వాసమో చూడండి'' అన్నాను మా వారిని ఉద్దేశించి. మా వారి పినతండ్రి కూతురు వసుధ, ఆమె భర్త శ్రీనివాస్ చేతిలో బ్యాగుతో లోపలికి రాబోయి జిమ్మీని చూసి అక్కడే ఆగిపోవటం అప్పుడే బయటకి వచ్చిన నాకంటపడింది.

మనిషి కోసం మొహం వాచినట్లున్న నాకు అనుకోని ఆ అతిథులను చూడగానే ప్రాణం లేచి వచ్చినట్లు అయింది.

నా వెనుకగా నిల్చున్న మా వారు ''ఇప్పుడు వీళ్లెందుకు వస్తున్నట్టు?''. అని స్వగతంలా అనుకున్నా నాకు స్పష్టంగానే వినిపించింది. ముఖమంతా నవ్వు పులుముకుని నేను, తెచ్చిపెట్టుకున్న బలవంతపు నవ్వుతో ఆయనా, మొత్తానికి అతిథులకు స్వాగతం చెప్పేశాం.

''బాగున్నావా అన్నయ్యా'' అంటూ ఆయన్ని ''ఎన్నాళ్లయింది వదినా మనం కలిసి'' అని నన్నూ ఆప్యాయంగా పలకరించింది వసుధ. ఆ ఆప్యాయతకు కరిగిపోయాను నేను. ''రండి రండి'' అంటూ వాళ్లకు సాదరంగా కాళ్లకు నీళ్లిచ్చి, కూర్చోమని సోఫా చూపించి, ముందు కాఫీ ఆఫర్ చేసి ఆ తరువాత టిఫిన్ పనిలో మునిగిపోయాను.


''కుక్కను పెంచుతున్నారా మీరు?'' అని అడిగింది వసుధ. లోలోపల కాస్త కష్టం అనిపించినా పైకి మాత్రం ''దాని పేరు జిమ్మీ. నాకు జంతువులంటే చాలా ప్రేమ. మా చిన్నతనంలో మా ఇంట్లో లేగదూడలతో ఆడుకునేదాన్ని. కోడిపిల్లల్ని, పిల్లిపిల్లల్ని చంకనేసుకుని తిరిగేదాన్ని'' అని నేను అంటుండగా మా వారు మధ్యలో అందుకుని ''అందుకే నీకు చదువు అబ్బలేదు'' అన్నారు.

''వదినకేమయింది అన్నయ్యా'' అంది వసుధ నవ్వుతూ.నేను మాత్రం ఏమీ మాట్లాడలేదు. జిమ్మీని ఒళ్లోకి తీసుకుని దాని తల నిమరటం మొదలుపెట్టాను. అలా చేస్తున్నప్పుడు నా వంకే చూస్తున్న దాని కళ్లల్లో నాకు బోలెడు ప్రేమ కనిపించింది. ఆ మర్నాడు ఆఫీసుకెళ్తున్న ఆయనకు టిఫిన్ బాక్స్ ఇద్దామని ముందుగదిలోకి వెళ్లినప్పుడు ''ఇంకా ఎన్నాళ్లు ఉంటారు వీళ్లు ఇక్కడ? నాకు ఇంటికెవరన్నా చుట్టాలొస్తే చిరాగ్గా ఉంటుంది. మన బాత్‌రూమ్‌లు, మన టాయిలెట్లు, మన బెడ్‌రూమ్‌లు మరొకరెవరైనా వాడుకుంటే భరించలేను నేను..ఆ సోది ఒకటి. వాగిన నోరువాగినట్టే వినలేక చస్తున్నాను.'' అన్నారు మావారు. నేను ఆశ్చర్యపోయాను. నా అంతరాత్మ లోపలి నుంచి 'మన సంస్కృతి, మన సంప్రదాయం, మన అతిథిమర్యాదలు అంటూ ఘోషించటం మొదలుపెట్టింది. అందుకే. ''ఈ రోజు రాత్రికి వెళ్లిపోతున్నారులెండి'' అని విసురుగా సమాధానం చెప్పి వంటగదిలోకి వచ్చాను.

★ ★ ★

నేను బెడ్‌రూమ్‌లో పడుకుని ఉన్నాను వట్టిగనే కళ్లు మూసుకుని. మా వారు ముందుగదిలో ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నారు. ఎప్పుడూ పెద్దగొంతుతో మాట్లాడే ఆయన ఆ రోజు మెల్లిగా మాట్లాడటం, మధ్యమధ్యలో 'డాక్టర్ మా ఆవిడ' అన్న మాటలు వినబడటంతో ఆటోమేటిక్‌గానే నా చెవులు రిక్కించుకున్నాయి.

''అవును డాక్టర్. మా ఆవిడ గురించే కొద్దిరోజులుగా ఆమె ప్రవర్తన అదోలా ఉంటోంది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉంటుంది. ఎందుకో విచారంగా ఉంటుంది. చెట్లను, పుట్టను చూస్తూ కన్నీళ్లు పెట్టుకుంటూ ఉంటుంది. కుక్కపిల్లనొకదాన్ని ఒళ్లో పెట్టుకుని దాంతో గంటల తరబడీ గడుపుతోంది. ఈ మధ్యన ఇదంతా చూస్తుంటే తనేదో మెంటల్ డిప్రెషన్‌లో ఉన్నట్లు అనుమానంగా ఉంది. అందుకే మిమ్మల్ని సంప్రదిస్తున్నాను. అలగే డాక్టర్. ఈ రోజు తీసుకొస్తాను. ఫ్రెండ్ ఇంటికని చెప్పి తీసుకొస్తాను.''




ఆ మాటలు చెవులో పడగానే తల దిమ్మెక్కిపోయింది నాకు. నా ఆలోచనలు, నా ఆరాటం, తపన, నా గుండెచప్పుళ్లు..అన్నీ ఆయనకు 'పిచ్చి'గా కనిపిస్తున్నాయన్న భయంకర నిజం నన్ను కొన్ని క్షణాలపాటు ఉక్కిరిబిక్కిరి చేసింది.